మరపురాని నేత వైఎస్సార్

ఘనంగా వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి

హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లో శనివారం వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పలుచోట్ల వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. జై వైఎస్సార్, జై జగన్ అంటూ నినాదాలు చేశారు. పలువురు కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు పాలు, బ్రెడ్డు పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. పెనుకొండలోని మడకశిర సర్కిల్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. మడకశిరలో రైతు దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, నాయకులు వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అలాగే హిందూపురంలో ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్, పార్టీ సమన్వయ కర్త దీపిక, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబీవుల్లా, కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి తదితరులు వేర్వేరుగా వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్:



పెనుకొండ: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



మడకశిర: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



టీచర్స్ కాలనీలో నివాళులర్పిస్తున్న ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్



పరిగి బస్టాండ్ వద్ద పార్టీ సమన్వయకర్త దీపిక ఆధ్వర్యంలో..



హిందూపురం: మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ ఆధ్వర్యంలో..



హిందూపురం: వైఎస్సార్ జయంతిలో పాల్గొన్న మధుమతిరెడ్డి

రైతు సంక్షేమానికి పెద్దపీట

పరిగి: మండలంలోని శ్రీరంగరాజుపల్లి రైతు భరోసా కేంద్రంలో శనివారం ఎరువుల పంపిణీ ప్రారంభించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ రాధ నేతృత్వంలో సర్పంచ్ మల్లక్క, ఉప సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకుడు కిరణ్ మాట్లాడారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ఒకప్పుడు ఏది కావాలన్నా రైతులు పట్టణాలకు వెళ్లేవారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గ్రామంలోనే రైతులకు కావాల్సిన అన్ని వసతులు సమకూరుస్తోందన్నారు. ఆర్బీకేలతో అన్ని విధాలా రైతులకు లాభదాయకమన్నారు. కార్యక్రమంలో నాయకులు వడ్డే నాగరాజు, గంగాధర్, తిమ్మేగౌడ, నారాయణస్వామి, గంగప్ప వలంటీర్లు పాల్గొన్నారు.



వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత

గుడిబండ: మండల కేంద్రానికి చెందిన లక్కప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం మృతుడి కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణసాయం కింద రూ.10 వేలను సర్పంచ్ కరుణాకర్ గౌడు అందజేశారు. మిగతా డబ్బులు బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గోవిందప్ప, భోజరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

మడకశిర: రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని హామీ ఇచ్చినట్లు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల కోదండరామిరెడ్డి శనివారం తెలిపారు. విజయవాడలో మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించామన్నారు. ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారన్నారు. అంతేకాకుండా సంబంధిత ఉన్నతాధికారులను కూడా కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలను సమర్పించినట్లు పేర్కొన్నారు.

మడకశిరకు రూ.14.44 కోట్ల పంటల బీమా

మడకశిర: నియోజకవర్గంలోని రైతులకు రూ.14.44 కోట్ల ఉచిత పంటల బీమా మంజూరైందని ఏడీఏ కృష్ణమీనన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బీమా నగదును ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కళ్యాణదుర్గంలో శనివారం జరిగిన రైతు దినోత్సవ సభలో రైతుల ఖాతాల్లోకి బటన్ నొక్కి జమ చేసినట్లు పేర్కొన్నారు. 17,350 మంది వేరుశనగ, 15 మంది బత్తాయి రైతులకు బీమా వచ్చిందన్నారు. రాగి పంటకు రూ.3.05 కోట్లు మంజూరైందన్నారు. అమరాపురంలో 6,353 మంది వేరుశనగ రైతులకు రూ.4.21 కోట్లు, గుడిబండలో 6,287 మంది వేరుశనగ రైతులకు రూ.2.04 కోట్లు, రొళ్లలో 4,710 మంది వేరుశనగ రైతులకు రూ.1.17 కోట్ల చొప్పున బీమా పరిహారం అందుతుందన్నారు.

సీఏలో పెనుకొండ విద్యార్థి ప్రతిభ



మనోహర్

పెనుకొండ: పట్టణం బోయగేరికి చెందిన బోయ పసువుల మనోహర్ అనే విద్యార్థి ఇటీవల విడుదలైన సీఏ ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటాడు. తిరుపతిలోని ఎమరాల్డ్ కళాశాలలో సీఏ చదువుతున్న మనోహర్.. 700 మార్కులకు 549 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు ప్రత్యేకంగా అభినందించారు.



